




# మనం మెదక్

సంగారెడ్డి సిద్దిపేట

శనివారం | 18 | నవంబర్ | 2023 | పేజీలు : 8


- గెలిచేది లేదని అమలుకు సాధ్యం కాని హామీలు
- పార్టీలు మారగానే మంచోడు చెడ్డోడవుతాడా?
- అన్నం పెట్టినోడికి సున్నం పెడితే ప్రజలు ఊరుకోరు
- ఇంట గెలిచి రచ్చ గెలవాలి: మంత్రి హరీష్‌రావు



# ఓట్ల కోసమే జూటా మాటలు

గజ్వేల్/జగదేవ్‌పూర్, నవంబర్ 17, మనం న్యూస్‌: గజ్వేల్ అభివృద్ధి చెందిందంటే సీఎం కేసీఆర్‌తోనే అని, గతుకులమయంగా ఉన్న గజ్వేల్‌ను బతుకుల గజ్వేల్‌గా చేశారని మంత్రి హరీష్‌రావు అన్నారు. శుక్రవారం మర్కుక్‌లో రోడ్ షో, దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపి మాట్లాడే మాటలు జూటా మాటలు అన్నారు. ఎలాగూ గెలవలేమని అమలుకు సాధ్యంకాని హామీలనిచ్చి ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. కొండపోచమ్మ రిజర్వాయర్ నెత్తిమీద గంగమ్మలాగ ఉందన్నారు. మార్కుక్ దిశ దశ మార్చింది కేసీఆరే అన్నారు. ఒకప్పుడు సర్కారు దవాఖానా అంటే భయపడే వారని, నేడు కార్పోరేట్ ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వ వైద్యం అందుతుందన్నారు. ఈసారి ఎన్నికల్లో గెలవగానే సన్నబియ్యం, అసైన్డ్ ల్యాండ్‌లకు పట్టాలిచ్చి హక్కులు ఇవ్వబోతున్నామన్నారు. రాష్ట్రంలోని కోటి కుటుంబాలకు రూ. 5 లక్షల జీవిత భీమా, సౌభాగ్యలక్ష్మి కింద రూ. 3 వేలు, రైతుబంధు కింద రూ. 16 వేలు ఇస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు వారంతట వారే మూడు గంటల కరెంటు ఇస్తామని చెప్తున్నారని, 10 హెచ్‌పి మోటార్ ఎవరు కొనివ్వాలని అన్నారు. కాంగ్రెస్‌ది 42 పేజీల మేనిఫెస్టో కాదని, 420 మేనిఫెస్టో అన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ మిగతా 2లో..

---

## అగ్రవర్ణాలకు అట్టడుగు వర్గాలకు

# బీజేపితో సమన్యాయం



దుబ్బాక/దుబ్బా టౌన్, నవంబర్ 17, మనం న్యూస్‌: అగ్రవర్ణ పేదల్లోని విద్యార్థులను, నిరుద్యోగులను ఆదుకునేందుకు ఈడబ్ల్యూఎస్ ద్వారా పది

- సబ్ కా సాత్ సబ్ కా వికాస్ ప్రధాని మోదీ నినాదం
- పంటనష్టం జరిగినా జరగలేదనడం బిఆర్ఎస్‌కే చెల్లుతుంది
- బిఆర్ఎస్ నాయకులకు మాటలు తప్ప చేతల్లో చేతకాదు
- నియోజకవర్గ యువతకు సుమారు వంద కంపెనీల్లో ఉద్యోగ కల్పన
- బీజేపి దుబ్బాక అసెంబ్లీ అభ్యర్థి రఘునందన్‌రావు

శాతం రిజర్వేషన్ కలిస్తున్న ఘనత కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వానిదే అని, అన్ని కులాలను, మతాలను సమదృష్టితో చూస్తూ ప్రతి ఒక్కరిని ఆదుకున్న ఘనత బీజేపి పార్టీదే అని బీజేపి ఎమ్మెల్యే అభ్యర్థి మాధవనేని రఘునందన్‌రావు అన్నారు. దుబ్బాక మండంలోని గంభీర్‌పూర్, శిలాజీనగర్, వెంకటగిరి తండాల్లోని గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మిగతా 3లో..

## దుబ్బాక నియోజకవర్గానికి బీజేపి బిఆర్ఎస్ చేసింది శూన్యం

- ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీలు మరిచిన రఘునందన్‌రావు
- తొమ్మిదేళ్ల పాలనలో బిఆర్ఎస్ విఫలం
- కాంగ్రెస్ ఆరు గ్యారంటీలతో ప్రజా సంక్షేమం
- దుబ్బాక కాంగ్రెస్ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి

2 లో



## బిఆర్ఎస్ గెలుపు ఖాయం

### ఇంటింటి ప్రచారంలో బిఆర్ఎస్ నాయకులు



నిజాంపేట, నవంబర్ 17, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి బిఆర్ఎస్‌తోనే సాధ్యమని మండల పార్టీ నాయకులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని దేశాయ్ బీడి కార్మికులకు కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల గురించి అర్థమయ్యే విధంగా వివరించారు. అదేవిధంగా బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. బిఆర్ఎస్ పార్టీ నుండి పద్మా దేవేందర్‌రెడ్డిని హ్యాట్రిక్ దిశగా అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని మండలాన్ని మరింత అభివృద్ధి చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నాగరాజు, నాయకులు , కొమ్మాట బాబు, ఎండి. అబ్దుల్, వై. వెంకటేశం, స్వామి గౌడ్, మావురం రాజు, లక్ష్మణ్, రామా గౌడ్, మహేష్, రంజిత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న బిఆర్ఎస్ నాయకులు తోట కమలాకర్‌రెడ్డి



మిరుదొడ్డి, నవంబర్ 17, మనం న్యూస్: మిరుదొడ్డి మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తోట కమలాకర్‌రెడ్డి తన మానవత్వాన్ని చాటుకున్నారు. మిరుదొడ్డి మండల కేంద్రానికి చెందిన భూంపల్లి కళ్యాణి వివాహానికి రూ. 10 వేల ఆర్థిక సాయం అందించారు. వివాహానికి డబ్బులు లేక ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్న విషయం తెలుసుకొని మానవత్వంతో నిరుపేద కుటుంబానికి చేయూతనందించారు. అనంతరం ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన సాధక్ కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అంజిరెడ్డి, యూత్ అధ్యక్షులు కుమార్, సీనియర్ నాయకులు గొల్ల రాములు, అంజిరెడ్డి, లింగం, రాములు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారంలో మాజీ జెడ్పీటిసి బిజ్జ సంపత్



నిజాంపేట, నవంబర్ 17, మనం న్యూస్: ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం బచ్చురాజుపల్లి గ్రామంలో మాజీ జెడ్పీటిసి బిజ్జ సంపత్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ ఏ గడపకు వెళ్లినా పద్మా దేవేందర్‌రెడ్డికి మద్దతుగా ప్రజలు తమ మద్దతు ప్రకటిస్తున్నారన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు ప్రతి ఇంటికి అందాయన్నారు. నూతన మేనిఫెస్టోను ప్రజలకు క్లుప్తంగా వివరించడం జరిగిందన్నారు. గ్రామాల్లో ప్రజల అభిమానం చూస్తుంటే ఖచ్చితంగా ముచ్చటగా మూడోసారి నియోజకవర్గంలో బిఆర్ఎస్ గెలుపు ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓట్ల కోసమే జూటా మాటలు

మొదటి పేజీ తరువాయి..

పాలనలో కరెంటు కష్టాలు చూస్తున్నామని, రైతులు ఇక్కడకు వచ్చి బాధపడుతున్నారన్నారు. బిఆర్ఎస్ మేనిఫెస్టోను కాంగ్రెస్ కాపీ కొట్టిందని, ఈటల రాజేందర్ బిఆర్ఎస్‌లో ఉన్నప్పుడు కేసీఆర్ మంచోడని, పార్టీ మారగానే చెడ్డోడయ్యాడా అన్నారు. గజ్వేల్ అభివృద్ధి చెందినట్లే హుజురాబాద్ అభివృద్ధి చేశావా అన్నారు. అన్నం పెట్టినోడికే సున్నం పెట్టే నాయకులున్నన్ని రోజులు ప్రజలు చూస్తున్నారన్నారు. బూతులు మాట్లాడే వారికి పోలింగ్ బూత్‌లలోనే బుద్ధి చెప్పాలన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. తెలంగాణ రాక ముందు ప్రజల జీవన శైలి, నేటి జీవనశైలి





పరిశీలించాలన్నారు. బిఆర్ఎస్ పాలనలో రియల్ ఎస్టేట్ అభివృద్ధి చెందిందని, నేడు కాంగ్రెస్, బీజేపి నాయకులు వస్తే రియల్ ఎస్టేట్ ఉండదన్నారు. ఎవరెన్ని చెప్పినా ఇక్కడి నాయకుడే రాష్ట్రాన్ని ఏలే సీఎం అయ్యాడని, అది మీరిచ్చిన ఘనత అన్నారు. తెలంగాణ అంటేనే గజ్వేల్ అంటారని, అది గజ్వేల్ ప్రజలు గమనించాలన్నారు. మీ చేతిలో ఉన్న వజ్రాయుధం ఓటును ఈనెల 30వ తేదీన బిఆర్ఎస్‌కు వేసి మరోసారి భవిష్యత్తును నిర్ణయించుకోవాలన్నారు. ఎవరెన్ని మాయమాటలు చెప్పినా గమనించాలని, మోసపోవద్దని ఆయన హితవు పలికారు.

# దుబ్బాక నియోజకవర్గానికి బీజేపి బిఆర్ఎస్ చేసింది శూన్యం

దౌల్తాబాద్, నవంబర్ 17, మనం న్యూస్: తొమ్మిది సంవత్సరాల పాలనలో బీజేపి, బిఆర్ఎస్ పార్టీలు దుబ్బాక నియోజకవర్గానికి చేసిందేమీ లేదని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం దౌల్తాబాద్ మండల పరిధిలోని గాజులపల్లి, దొమ్మాట, ముత్యంపేట, లింగరాజుపల్లి, మధునగర్, ముబారస్‌పూర్, సూరంపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప ఎన్నికల్లో రఘునందన్‌రావు మాయమాటలు చెప్పి దుబ్బాక ప్రజలను మభ్యపెట్టి గెలిచి ఇచ్చిన హామీలను మర్చిపోవడం సిగ్గుచేటన్నారు. దుబ్బాక నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చసిన దివంగత నేత ముత్యంరెడ్డి పనులు తప్ప ఇప్పటి వరకు ఏమీ చేయలేదని వారు విమర్శించారు. దౌల్తాబాద్ మండలంలో మహాత్మా జ్యోతిరావుపూలే కళాశాలతోపాటు ప్రతి గ్రామంలో డ్వాక్రా మహిళా భవనాలను, గ్రామ పంచాయతీ భవనాలను, రోడ్లను అభివృద్ధి చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. తెలంగాణ ఏర్పడ్డాక బంగారు తెలంగాణ చేస్తానన్న ముఖ్యమంత్రి కేసీఆర్ ఆ మాట మర్చిపోయి రాష్ట్రంలో మాత్రం మందు షాపులో బెల్టు షాపులతో అభివృద్ధి చేశారని ఎద్దేవా చేశారు. నిరుద్యోగులకు ఒక్క ఉద్యోగం ఇవ్వకపోవడంతో పాటు విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చారని విమర్శించారు. తొమ్మిదేళ్ల పాలనలో దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోకపోవడంతో చూడడానికి సిగ్గుచేటుగా ఉందన్నారు. రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో





తీర్చిదిద్దేందుకు కంకణబద్ధులై ఉన్నారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతులకు రెండు లక్షల రుణమాఫీతోపాటు దివ్యాంగులకు రూ. 6 వేల పింఛన్ అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మేనిఫెస్టో విడుదల చేయడంతో ఇరు పార్టీలకు చెమటలు పట్టే విధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పడాల రాములు, మాజీ అధ్యక్షులు దశరథరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు బండారు లాలు, మాజీ సర్పంచ్ భద్రయ్య, మాజీ ఎంపిటిసి మద్దెల స్వామితోపాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### -శ్రీనివాస్‌రెడ్డి మాతృమూర్తి ప్రచారం

దుబ్బాక కాంగ్రెస్ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా శుక్రవారం దుబ్బాక మున్సిపాలిటీలోని 16, 19 వార్డుల్లో చెరుకు శ్రీనివాస్‌రెడ్డి మాతృమూర్తి విజయలక్ష్మి, శ్రీనివాస్‌రెడ్డి సతీమణి చెరుకు అర్పిత కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలను ప్రభుత్వం ఏర్పడగానే అమలు చేస్తుందని, మహిళలకు ఆర్టీసిలో ఉచిత ప్రయాణ సౌకర్యం ఉంటుందని, రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా రూ. 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందన్నారు. బిఆర్ఎస్, బీజేపిలు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి మోసం చేశాయన్నారు. కావున ప్రతి ఒక్కరు తమ ఓటును హస్తం గుర్తుకు వేసి శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.







## అగ్రవర్ణాలకు అట్టడుగు వర్గాలకు

# బీజేపితో సమన్యాయం





మొదటి పేజీ తరువాయి..

మాట్లాడుతూ పేద ప్రజలను ఆదుకున్న పార్టీ భారతీయ జనతా పార్టీ అని, బీజేపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక దళిత బిడ్డ అయిన రామ్‌నాథ్ కోవింద్‌ను రాష్ట్రపతిగా చేసిందని, మరోమారు అవకాశం వచ్చిన తర్వాత గిరిజన బిడ్డ అయిన ద్రౌపది ముర్మును రాష్ట్రపతిగా నియమించిందన్నారు. కేంద్రంలోని నరేంద్రమోదీ నినాదం సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అని, నిరంతరం పేద ప్రజల అభ్యున్నతి కోసమే పాటుపడుతున్నామన్నారు. గంభీర్‌పూర్ గ్రామంలోని రైతులు పంట నష్టపోతే పంట నష్టం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తే ఇక్కడి లోకల్ నాయకులు మంత్రిని తీసుకువచ్చి గంభీర్‌పూర్‌లో పంట నష్టమే కాలేదని చెప్పడం బాధాకరమన్నారు. రైతన్నలు కాపాడాల్సిన ప్రజాప్రతినిధులే నష్టం కాలేదని చెప్పడం ఎంత వరకు సబబు అన్నారు. మంత్రి హరీష్‌రావు దుబ్బాక ఒక కన్ను, సిద్దిపేట ఒక కన్ను అని



ఉప ఎన్నికల్లో ప్రగల్బాలు పలికాడని, గంభీర్‌పూర్ గ్రామ పంచాయతీ భవనానికి నిధులెందుకు విడుదల చేయలేదో ఇక్కడి ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. గ్రామాల్లో వేసిన సిసి రోడ్ల నిధులు కూడా కేంద్ర ప్రభుత్వం ఎన్‌ఆర్‌ఈజిఎస్ కింద ఇచ్చిన నిధులు తప్ప రాష్ట్రం ఇచ్చిన నిధులు ఏమీ లేవన్నారు. కొంతమంది రఘునందన్ గెలిచాక ఏం చేశాడని మాట్లాడుతున్నాడని, రఘునందన్ గెలుపే ఒక ప్రభంజనమని, ఒక సంచలనమని, తాను గెలవగానే ప్రపంచంలోని 28 దేశాల్లో బాణాసంచా కాల్చి దుబ్బాక ఖ్యాతిని చాటారన్నారు. ఇప్పుడు ఎక్కడ చూసినా దుబ్బాక పేరు మారుమోగుతుందన్నారు. పది సంవత్సరాల తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్కరికి కూడా నూతన రేషన్ కార్డు మంజూరు చేయలేదన్నారు. నేను గెలిచాకే ఇక్కడి నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో వందకు పైగా కంపెనీలు తీసుకువచ్చి 1700 మందికి పైగా నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించానన్నారు. ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి 24 గంటలు దుబ్బాక ప్రజల ఆశ, ఊపిరిగా బ్రతికి ఇక్కడి ప్రజలకు సేవ చేశానన్నారు. శిలాజీనగర్ గ్రామ వాసులకు పూర్తికాని డ్వాక్రా భవనాన్ని నేను గెలిచాకే పూర్తి చేయిస్తున్నానన్నారు. 20 సంవత్సరాల కింద ఇక్కడి గ్రామాల ప్రజలకు ఆకారం శివార్లలో భూమి పట్టాలిచ్చారు కానీ భూమి ఎక్కడుందో వారికి చెప్పలేదన్నారు. ఆ గ్రామ ప్రజలు భూమి తమదే అని మాట్లాడితే, ఆర్డీఓ, కలెక్టర్‌ను తీసుకువచ్చి ఆకారం, శిలాజీ నగర్ గ్రామాల్లో సర్వే చేయంచి పట్టాలిప్పించానన్నారు. పదేళ్లుగా ఎంపిగా ఉన్న కొత్త ప్రభాకర్‌రెడ్డి, పక్కనే ఉన్న గ్రామాల్లో ఉన్నా కూడా ఈ గ్రామ ప్రజలకు ఏమీ చేయలేదన్నారు. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు దేశ ప్రజలు కోరుకున్న రామమందిర నిర్మాణం చేపట్టి పూర్తి చేయిస్తున్న ఘనత బీజేపిదే అన్నారు. ఇక్కడి గిరిజన బిడ్డల కోసం తెలంగాణ రాష్ట్రానికి గిరిజన యూనివర్సిటీని ఏర్పాటు చేసిందన్నారు. తెలంగాణ వస్తే అందరికీ సమన్యాయం జరుగుతుందని ఆశపడ్డ తెలంగాణ ప్రజలకు నేడు నిరాశే మిగిలిందన్నారు. బిఆర్‌ఎస్ నాయకుల మాటలు కోటలు దాటుతాయే తప్ప చేతల్లో మాత్రం ఏదీ చేతకాదన్నారు. అభివృద్ధి విషయంలో తనతోపాటు పోటీ పడాలే తప్ప అమాయక ప్రజలను ఉసిగొల్పి దాడులు చేయడం సరికాదన్నారు. మూడేళ్లలోనే దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి కోసం శాయశక్తులా కృషి చేశానని, మరోమారు అవకాశమిస్తే మరింత అభివృద్ధి చేస్తానని, నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కమలం గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు అంబటి శివ ప్రసాద్ గౌడ్, స్పోర్ట్స్ సెల్ కన్వీనర్ దూలం వెంకట్ గౌడ్, బూత్ అధ్యక్షులు సాయి బానోతు సంతోష్, అజయ్, సురేష్, మాజీ సర్పంచ్ నారాయణ, ఎల్లారెడ్డి, రాజు, రవి శ్రీనివాస్, రవి కుమార్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**దౌల్తాబాద్‌లో...** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి బీజేపితోనే సాధ్యమవుతుందని దుబ్బాక బీజేపి ఎమ్మెల్యే అభ్యర్థి రఘునందన్‌రావు అన్నారు. శుక్రవారం దౌల్తాబాద్ మండల పరిధిలోని కోనాపూర్, మహ్మద్‌షాపూర్, తిరుమలాపూర్



గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగారు తెలంగాణను అప్పుల తెలంగాణగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. మిగులు బడ్జెట్‌లో ఉన్న రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారని మండిపడ్డారు. బిఆర్‌ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి గత తొమ్మిదేళ్లలో నియోజకవర్గంలో ఏం అభివృద్ధి చేశారో తెలియజేయాలన్నారు. గ్రామాల కోసం కేంద్రం నిధులు మంజూరు చేయడంతోనే గ్రామాల్లో నూతన ఒరవడి నెలకొందన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని చెప్పుకోవడం సరికాదన్నారు. తాను గెలిచిన మూడేళ్లలో నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు చేసి మళ్లీ ముందుకు వస్తున్నానని, ఆశీర్వదించి గెలిపించినట్లయితే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ దుబ్బాక నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. అనంతరం ఆయా గ్రామాల్లో వివిధ పార్టీలకు చెందిన కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నాయకులు బీజేపిలో చేరగా వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు పంచం స్వామి, కొత్త సురేందర్‌రెడ్డి, బీజేపి మండల అధ్యక్షులు పోతరాజు కిషన్, ఉపాధ్యక్షులు గడ్డమీద స్వామి, బీజేపి సీనియర్ నాయకులు కుమ్మరి నర్సింలు, రామస్వామి గౌడ్, భూపాల్‌రెడ్డి, సత్యనారాయణ గౌడ్, నరసింహారెడ్డి, ముత్యాల శ్రీనివాస్, ప్రసాద్‌రావు, రంజిత్ గౌడ్, బూత్ అధ్యక్షులు రమేష్ గౌడ్, రమేష్, ప్రవీణ్, గణేష్, మల్లేశం, గణేష్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.












# జనగామ నియోజకవర్గ బిఆర్‌ఎస్ నాయకులే ఆంధ్రోళ్లు

## మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి

చేర్యాల, నవంబర్ 17, మనం న్యూస్‌: జనగామ నియోజకవర్గానికి బిఆర్‌ఎస్ నాయకులే ఆంధ్రోళ్లని, ఈ ప్రాంతానికి అన్యాయం చేసిన కేసీఆర్‌కు అడుగుపెట్టే అర్హత లేదని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరతి ప్రతాప్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన నివాసంలో మాట్లాడుతూ రైతుల పంట పొలాల కోసం ఎంతో కష్టపడి తాను ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో తపాస్‌పల్లి, లద్నూరు, గండి రామారం రిజర్వాయర్లు తీసుకువచ్చి సాగునీరు అందించి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తుంటే సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావు కక్షకట్టి తపాస్‌పల్లి రిజర్వాయర్ సాగునీరును తరలించుకుపోతున్నారన్నారు. తాము ఒప్పుకోనందునే తనపై అక్కసుతో పార్టీ నుండి బయటకు పంపించారని గుర్తు చేశారు. చేర్యాల ఒకప్పుడు తాలూకాగా, నియోజకవర్గ కేంద్రంగా ఉండేదని, చేర్యాల నియోజకవర్గం తరలిపోవడానికి పొన్నాల లక్ష్మయ్యనే కారణమన్నారు. రెవెన్యూ డివిజన్ చేయాలని ఈ ప్రాంత ప్రజలు ఎంతో కాలంగా పోరాడుతేంటే కేసీఆర్, హరీష్‌రావులు మండలాలను సిద్దిపేట, హుస్నాబాద్, గజ్వేల్ ప్రాంతాలకు తరలించి తీరని న్యాయం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మద్దూరు జెడ్పిటిసి గిరి కొండల్‌రెడ్డి, రామగళ్ల పరమేశ్వర్, కొమ్ము నర్సింగరావు, ఉడుముల భాస్కర్‌ఎరడ్డి, పూర్మ ఆగంరెడ్డి, కొమ్ము రవి, అంబాల నాగేశ్వర్ గౌడ్, బండి శ్రీనివాస్ చెవిటి లింగం, సందుల సురేష్, ఉడుముల బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# గజ్వేల్ గౌరవాన్ని పెంచిన కేసీఆర్



## నేడు చేర్యాలకు సీఎం కేసీఆర్

### సభాస్థలిని పరిశీలించిన బిఆర్ఎస్ నాయకులు

చేర్యాల, నవంబర్ 17, మనం న్యూస్‌: చేర్యాల ప్రజల ఆకాంక్షల కోసం నేడు సీఎం కేసీఆర్ చేర్యాలకు రానున్నారని ఎమ్మెల్సీ, జనగామ బిఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. చేర్యాల పట్టణ కేంద్రంలోని మార్కెట్ పక్కన ఏర్పాటు చేసిన సభా స్థలిని పరిశీలించారు. శుక్రవారం ఎమ్మెల్యే, ఆర్టీసి ఛైర్మన్ ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే, రైతుబంధు సమితి ఛైర్మన్ డాక్టర్ తాటికొండ రాజయ్య, స్థానికులతో కలిసి పల్లా రాజేశ్వర్‌రెడ్డి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవల జనగామలో సీఎం కేసీఆర్ సభ జరిగినా ఈ ప్రాంత వాసుల కోరిక మేరకు శనివారం చేర్యాలకు సీఎం కేసీఆర్ మధ్యాహ్నం 3 గంటలకు వస్తున్నారని, ఈ సభను ప్రజలంతా హాజరై విజయవంతం చేయాలని కోరారు. జనగామ నియోజకవర్గంలో గులాబీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి రావాలని, కేసీఆర్‌కు బ్రహ్మాండంగా స్వాగతం పలికేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. సిద్దిపేట, గజ్వేల్‌లో జెండా ఎత్తితే ఇక్కడ జెండా ఎత్తారని, అక్కడ గజ్జె కడితే ఇక్కడ గజ్జెకట్టి పాటలు పాడి సీఎంకు మద్దతుగా నిలిచి ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో భాగస్వామ్యమయ్యారన్నారు. చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు విషయమై జనగామ సభలో సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారని, మరోసారి కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్తానని, డివిజన్ సాధించుకుంటామన్నారు. గజ్వేల్‌కు సమీపంలో ఉన్న కేసీఆర్‌కు ఇక్కడి ప్రజలతో సన్నిహిత సంబంధం ఉందని, చేర్యాల అభివృద్ధికి ప్రత్యేక నిధులను తెచ్చుకుందామన్నారు. గతంలో ఎమ్మెల్యేగా ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిని ఏవిధంగా ఆదరించారో అలాగే తనను కూడా ఆదరించాలని ఆయన కోరారు.



-లీడర్లు మారారు... బతుకులు మారలేదు

-కేసీఆర్ రాకతో మారిన బతుకులు

-కేసీఆర్ పాలనలో కరువు లేదు కర్ఫ్యూ లేదు

-ప్రతిపక్షాలకు ఓటేస్తే బతుకులు గోవిందానే

-కుకునూరుపల్లి ఎన్నికల సభలో మంత్రి హరీష్‌రావు

కొండపాక, నవంబర్ 17, మనం న్యూస్‌: గజ్వేల్ గౌరవాన్ని పెంచిన కేసీఆర్‌ను మరోసారి ఆశీర్వదించాలని మంత్రి హరీరావు అన్నారు. కుకునూరుపల్లి మండల కేంద్రంలో శుక్రవారం సాయంత్రం జరిగిన ఎన్నికల ప్రచార సభలో మాట్లాడారు. కల్లబొల్లి మాటలు చెబుతూ ఎన్నికల ముందు వచ్చే ప్రతిపక్షాల మాటలను నమ్మి మోసపోవద్దని తెలిపారు. కేసీఆర్ రాకతో గజ్వేల్ దశ దిశ మారందని, బతుకులు మారాయన్నారు. కేసీఆర్ రాష్ట్రంలో సంపాదన పెంచి అందరికీ పంచారని, దశాబ్ద కాలం నుండి లీడర్లు మారారు కానీ ప్రజల బతుకులు మారలేదన్నారు. కారు కేసీఆర్ సారు వచ్చిన తర్వాతనే ఈ ప్రాంత అభివృద్ధి జరిగిందన్నారు. రైతుల కష్టాలు తెలిసిన కేసీఆర్ వారి అభివృద్ధికి అనేక పథకాలను అమలు చేశారన్నారు. మిషన్ భగీరథతో ఇంటింటికి తాగునీటి సరఫరాతో మహిళల గోస తీర్చారన్నారు. రాష్ట్రంలో బీజేపి అధికారంలోకి వచ్చేది లేదని, వారు డక్ ఔట్ కావడం ఖాయమన్నారు. కాంగ్రెస్ వారు వస్తే కరెంటు రాదని, కర్ణాటక చూస్తుంటే అర్థమవుతుందన్నారు. బిఆర్ఎస్ అధికారంలోకి రాగానే రేషన్ షాపుల్లో అందరికీ సన్నబియ్యం అందిస్తామని తెలిపారు. ఈ ప్రాంత కరువును పారదోలి కరువు లేక కర్ఫ్యూ లేకుండా చేసిన సీఎం కేసీఆర్‌కు మరోసారి గెలిపించాలని కోరారు. సౌభాగ్యలక్ష్మి కింద రూ. 3 వేలు అందిస్తామని, ఇప్పటికే 14 వేల కోట్ల రుణమాఫీ చేశామని, మరో నాలుగు వేల కోట్ల వడ్డీ మాఫీని ఎన్నికల కమీషన్ అనుమతిస్తే వెంటనే వేస్తామన్నారు. రైలు, గోదావరి నీళ్లు ఇంటి ముందు తెచ్చిన ఘనత కేసీఆర్‌దే అన్నారు. జూటామాటలకు మోసపోతే గోసపడుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డి, డిసిసిబి ఛైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవిందర్, ఈజిఎస్ రాష్ట్ర కౌన్సిల్ డైరెక్టర్ కోల సద్గుణ, భారత జాగృతి ప్రధాన కార్యదర్శి అనంతుల ప్రశాంత్, కుకునూరుపల్లి సర్పంచ్ పోల్కంపల్లి జయంతి నరేందర్, లకుడారం సర్పంచ్ కనకవ్వ ఐలయ్య, పిఎసిఎస్ వైస్ ఛైర్మన్ అమరేందర్, రాగల దుర్గయ్య, కాచం నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## 360 డిగ్రీలతో పర్యవేక్షణ

చిన్నకోడూరు, నవంబర్ 17, మనం న్యూస్‌: ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ఎలాంటి ప్రలోభాలకు పాల్పడకుండా 360 డిగ్రీలు తిరుగుతూ ప్రతి విషయం రికార్డింగ్ చేసేలా ఎన్నికల సంఘం ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాన్ని ఏర్పాటు చేసింది. వాహనానికి జిపిఎస్ ఏర్పాటు చేసి సిసి కెమెరాను అమర్చి ఎన్నికల నియమావళి, పనితీరు మొత్తం ఎన్నికల కమీషన్‌కు అనుసంధానంగా ఏర్పాటు చేసింది. ఓటర్లకు పంచే నగదు, కానుకలను గుర్తించడంతోపాటు తదితర విషయాలను పట్టుకుంటుంది. ఎన్నికలు జరిగేంత వరకు నిరంతరం సుడిగాలిలా చెక్కర్లు కొడుతూ నిఘా ఉంచుతుంది.

# కాంగ్రెస్‌ను నమ్మితే ఆగమైతం



చిన్నకోడూరు, నవంబర్ 17, మనం న్యూస్‌: కల్లబొల్లి మాటలు చెప్పే కాంగ్రెసోళ్ల మాటలు వింటే ఆగమైతమని ఎంపిపి మాణిక్యరెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణశర్మ అన్నారు. పార్టీ ప్రచారంలో భాగంగా పెద్దకోడూరు, మాచాపూర్ గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో వందలాది మంది ప్రాణాలను బలికొని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేస్తే తెలంగాణ ఇచ్చిందన్నారు. ఎన్నికల సమయంలో వచ్చే కాంగ్రెసోళ్ల మాటలు నిమ్మ బోర్లా పడొద్దని, అభివృద్ధి సంక్షేమంతో ముందుకు పోతున్న బిఆర్ఎస్‌కు పట్టం కట్టాలన్నారు. ఆపతైనా, సంపతైనా అందుబాటులో ఉండే మన నాయకుడు హరీష్‌రావుకు లక్షా యాభై వేల పై చిలుకు మెజార్టీ అందించి దేశంలోనే సిద్దిపేటను రికార్డు స్థాయిలో ఉంచాలని కోరారు. బీడువడ్డ భూములకు రంగనాయక సాగర్ ద్వారా గోదావరి జలాలను అందించి ప్రతి గుంట తడిపిన హరీష్‌రావు వెంటే మనమంతా ఉండాలని కోరారు. బిఆర్ఎస్ 24 గంటల కరెంటు ఇస్తుంటే కాంగ్రెసోళ్లు మూడు గంటల కరెంటు చాలని రైతులను అగౌరవపరిచేలా మాట్లాడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపిపి కీసరి పాపయ్య, ఏఎంసి ఛైర్మన్ కొండం రవిందర్‌రెడ్డి, సొసైటీ ఛైర్మన్‌లు సదానందం, కనకరాజు, మండల పార్టీ అధ్యక్షులు కాముని శ్రీనివాస్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు ఉమేష్ చంద్ర,మెట్‌పల్లి సర్పంచ్ సింగిరెడ్డి విజయ వినయ్‌రెడ్డి, ఆయా గ్రామాల ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.







# రాచరిక పాలనను తరిమికొట్టాలి

## బీజేపి సిద్దిపేట అభ్యర్థి దూది శ్రీకాంత్‌రెడ్డి

సిద్దిపేట, నవంబర్ 17, మనం న్యూస్ ప్రతినిధిః తెలంగాణలో రాచరిక పాలన నడుస్తోందని, వచ్చే ఎన్నికల్లో బీజేపికి ఓటేసి బంగారు భవిష్యత్తును పొందాలని సిద్దిపేట నియోజకవర్గ బీజేపి పార్టీ అభ్యర్థి దూది శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సిద్దిపేట రూరల్ మండలం పెద్దలింగారెడ్డిపల్లి, రాఘవాపూర్, పుల్లూరు గ్రామాలలో బీజేపి ప్రచారాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా దూది శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ సిద్దిపేట నియోజకవర్గంలో లాభపడ్డది బిఆర్ఎస్ నాయకులే తప్ప ప్రజలు కాదన్నారు. ఏ పథకం వచ్చినా ముందుండేది





బిఆర్ఎస్ కార్యకర్తలే అన్నారు. ఒక్కసారి తనకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఓటు వజ్రాయుధం లాంటిదని, ప్రజలు సరైన నిర్ణయాన్ని తీసుకొని బీజేపి పార్టీకి ఓటేయాలని అన్నారు.



# మొదటి విడత సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ పూర్తి



సిద్దిపేట రూరల్, నవంబర్ 17, మనం న్యూస్ః ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవియంల మొదటి విడత సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ చేసేందుకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా ఎన్నికల అధికారి ప్రశాంత్ జె పాటిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్, సిద్దిపేట శాసనసభ ు అవసరమైన అదనపు బ్యాలెట్ బాక్సులను కేటాయించి ర్యాండమైజేషన్ నిర్వహించారు. అనంతరంకొండపాక మండల కేంద్రంలోని ఈవియం గోడౌన్‌లలో బ్యాలెట్ యూనిట్‌లనుఈఎంఎస్ ద్వారా స్కానింగ్ చేసి రిటర్నింగ్ అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, పొలిటికల్ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్




సిద్దిపేట, నవంబర్ 17, మనం న్యూస్ ప్రతినిధిః తెలంగాణ శాసనసభ ఎన్నికల ప్రక్రియలో భాగంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ ఇందూర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేస్తున్న స్ట్రాంగ్‌రూమ్, కౌంటింగ్‌సెంటర్ల పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. కావాల్సిన ఏర్పాట్లను, సలహాలను అధికారులకు తెలిపారు. మైదానం ప్రకాశవంతంగా కనిపించడం కోసం ఎల్ఈడి లైట్లు అమర్చాలని తెలిపారు. అంతకుముందు రాజీవ్ రహదారి నాగులబండ సమీపంలో ఏర్పాటు చేసిన ఎస్ఎస్‌టి పొన్నాల సెంటర్‌ను పరిశీలించి సిబ్బంది, పోలీస్ అధికారులు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్నందున అసహనం వ్యక్తం చేశారు. నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కలెక్టర్ వెంట సిద్దిపేట ఆర్‌డిఓ రమేష్‌బాబు, ఏసిపి సురేందర్‌రెడ్డి, త్రీ టౌన్ సిఐ భాను ప్రసాద్, మున్సిపల్ కమీషనర్ సంపత్‌కుమార్, విద్యుత్ ఎస్ఈ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీతోనే ప్రజలకు భవిష్యత్తు

## ప్రచారంలో దూసుకుపోతున్న పూజల హరికృష్ణ



సిద్దిపేట రూరల్, నవంబర్ 17, మనం న్యూస్ః కాంగ్రెస్ ప్రవేశపెట్టిన పథకాలను కొనసాగిస్తూ బిఆర్ఎస్ పార్టీ గొప్పలు చెప్పడం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పూజల హరికృష్ణ అన్నారు. శుక్రవారం నారాయణరావుపేట మండలం గుర్రాలగొంది గ్రామంలో ఆయన గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ప్రజలతో మమేకమై తనదైన శైలిలో ప్రచారం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ పదేండ్ల తెరాస పాలనలో అన్ని వర్గాలకు అన్యాయం చేసిందన్నారు. నియోజకవర్గంలో ఏ గ్రామంలో చూసినా పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారన్నారు. బిఆర్ఎస్ నాయకులకు కబ్జాలు చేయడం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. కేసీఆర్ కుటుంబం మాత్రమే నీళ్ల, నిధులు, నియామకాల్లో ముందుందని, రాష్ట్ర ప్రజల సక్షేమంపై పట్టింపు లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, అన్ని వర్గాలకు న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు బొమ్మల యాదగిరి, మండల అధ్యక్షులు బర్మా రామచంద్రం, హర్షద్, అజ్మద్ తదితరులు పాల్గొన్నారు.



# బీజేపి ఇంటింటి ప్రచారం

## పంజా విజయ్ గెలుపు ఖాయం



నిజాంపేట, నవంబర్ 17, మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి బీజేపితోనే సాధ్యమవుతుందని బీజేపి నాయకులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదేళ్ల నుండి ఎమ్మెల్యేగా పద్మాదేవేందర్‌రెడ్డి మెదక్‌కు చేసిందేమీ లేదన్నారు. బిఆర్ఎస్ మాయమాటలు నమ్మి మోసపోవద్దని వారు సూచించారు. బీజేపి అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కుమార్, రమేష్, ప్రవీణ్, సత్యనారాయణ, ప్రశాంత్ పాల్గొన్నారు.

# నేడు చేర్యాలలో సీఎం పర్యటన

## -పర్యటనకు ఎనిమిది సెక్టార్లుగా పటిష్ట బందోబస్తు

## -పోలీస్ కమీషనర్ శ్వేత

సిద్దిపేట, నవంబర్ 17, మనం న్యూస్ ప్రతినిధిః సీఎం కేసీఆర్ చేర్యాల పర్యటన నే పథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సిపి శ్వేత అన్నారు. శుక్రవారం చేర్యాల కళ్యాణి గార్డెన్‌లో పోలీస్ అధికారులు, సిబ్బందికి పటిష్ట బందోబస్తుపై దిశానిర్ధేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాహనదారులు వాహనాలను పార్కింగ్ ప్రదేశాల్లో పార్కింగ్ చేయాలన్నారు. అడిషనల్ డిసిపిలు, ఏసిపిలు, సిఐలు, ఎస్ఐలు పోలీస్ సిబ్బందితో ఎనిమిది సెక్టార్లుగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మధ్యాహ్నాం 1 గంట నుండి సాయంత్రం 7 గంటల వరకు ట్రాఫిక్ డైవర్షన్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ డిసిపిలు అందె శ్రీనివాస్‌రావు, మల్లారెడ్డి, రాంచంద్రారావు, సుభాష్ చంద్రబోస్, ఏసిపిలు సతీష్, రమేష్, రవిందర్‌రాజ్, సిఐలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటుబ్యాంకుగా చూస్తున్న పార్టీలకు బుద్ధి చెబుదాం

## -మనం గెలుద్దాం.. అభివృద్ధి చేసుకుందాం

## -బిఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి నీలం మధు

పటాన్‌చెరు, నవంబర్ 17, మనం న్యూస్ః ముదిరాజ్‌లను కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తున్న పార్టీలకు ఈసారి ఎన్నికల్లో బుద్ధి చెబుదామని బిఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి నీలం మధు అన్నారు. ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మరోసారి గెలిస్తే కుటుంబం గెలిచినట్లే అని, నన్ను గెలిపిస్తే ప్రజలంతా ఎమ్మెల్యేలుగా గెలిచినట్లే అని నీలం మధు ముదిరాజ్ అన్నారు. తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని తెల్లాపూర్, అంబేద్కర్ కాలనీ, కొమురంభీం కాలనీతోపాటు పలు కాలనీల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఆత్మగౌరవాన్ని దెబ్బతీసి మనలను బానిసలుగా చూసిన నాయకులు





ప్రస్తుతం మన వర్గాల మీద ప్రేమ ఒలకబోసి ఓట్లు కొల్లగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల ముందు ఇచ్చే అబద్ధపు హామీలు మనకు వద్దని, మనకు మన ఓట్లు వేసుకొని మనమే పాలన చేసుకుందామన్నారు. తెల్లాపూర్ మున్సిపల్ ప్రజలకు ఎమ్మెల్యే చేసింది శూన్యమన్నారు. మున్సిపాలిటీ పేరుతో అడ్డగోలు ఇంటి టాక్స్‌లు పెంచి సామాన్య ప్రజలకు భారం మోపారన్నారు. తెల్లాపూర్ మున్సిపాలిటీలో ఇండ్లు లేని నిరుపేదలకు వంద గజాలా చొప్పున ఇండ్ల స్థలాలు పట్టాలు అందంచి ఇండ్ల నిర్మాణానికి సమాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఇక్కడి విద్యార్థులు ఉన్నత చదువుల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా ప్రభుత్వ జూనియర్ కళాశాల సైతం ఏర్పాటు చేయిస్తానని ప్రకటించారు. కావున ప్రజలు ఏనుగు గుర్తుపై ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేటి వరకు జిల్లాలో రూ. 4,61,60,738లు సీజ్

### జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శరత్



సంగారెడ్డి, నవంబర్ 17, మనం న్యూస్ః ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు జిల్లాలో నిర్వహించిన తనిఖీలో 147 కేసుల్లో రూ. 4,61, 60, 738ల నగదు సీజ్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శరత్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు రూ. 50 వేలకు మించి ఆధారాలు లేకుండా తరలిస్తున్న 147 మంది నుండి రూ. 4, 61, 60,738లు సీజ్ చేయడం జరిగిందని, అందులో సరైన ఆధారాలు సమర్పించిన 133 మందికి రూ. 3,08,55,738లు నగదు విడుదల చేసినట్లు తెలిపారు. మిగతా 14 కేసులలో రూ. 1,37,26,000 ఆదాయపన్ను శాఖకు రిఫర్ చేసినట్లు తెలిపారు. మిగిలిన 11 కేసులకు సంబంధించి రూ. 15, 79, 000లుసరైన ఆధారాలు జిల్లా గ్రీవెన్స్ సెల్‌లో సమర్పించి విడుదల చేసుకోవాలని సూచించారు.

## ధర్మానికి అధర్మానికి మధ్య యుద్ధం

### -నందీశ్వర్ గౌడ్



పటాన్‌చెరు, నవంబర్ 17, మనం న్యూస్ః పటాన్‌చెరు నియోజకవర్గంలో ధర్మానికి, అధర్మానికి మధ్య యుద్ధం జరుగుతుందని పటాన్‌చెరు పోలీసులు మహిపాల్‌రెడ్డి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని నందీశ్వర్ గౌడ్ అన్నారు. శాంతియుతంగా చట్ పూజా కార్యక్రమం నిర్వహిస్తుండగా అనుమతులు లేవని పోలీసులు అనడం సిగ్గుచేటని, ఎమ్మెల్యే చెప్పినట్లు పోలీసులు వ్యవహరిస్తున్నారని, పోలీసులపై గవర్నర్‌కు ఫిర్యాదు చేస్తాననని నందీశ్వర్ గౌడ్ అన్నారు. రూ. 30 కోట్ల డంపింగ్ జరుగుతుందని పోలీసులకు ఫిర్యాదు ఉన్నా సిఐ మహిపాల్‌రెడ్డికి సమాచారమిచ్చినా అక్కడ ఉన్న డబ్బులు వేరేచోట తరలించారన్నారు. పోలీసులు టీఆర్ఎస్‌కు తొత్తులుగా అనడానికి ఈ కారణాలు సరిపోవా అన్నారు. వేలకోట్లు దోచుకున్న మహిపాల్‌రెడ్డి తన ధన బలంతో ఏదైనా చేయవచ్చని అనుకుంటున్నాడని, ప్రజలు తగిన బుద్ధి చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు



పటాన్‌చెరు, నవంబర్ 17, మనం న్యూస్ః తెల్లాపూర్ మున్స్పిల్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపిటిసిలు ఖానాపురం మోహన్‌రెడ్డి, రత్నం, సీనియర్ నాయకులు వడ్డే నరసింహ, పెంటయ్య, సత్యనారాయణ, గంగారాం తదితరులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సమక్షంఓ బిఆర్ఎస్‌లో చేరారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో



చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ లలిత సోమిరెడ్డి, వైస్ ఛైర్మన్ రాములు గౌడ్, పార్టీ అధ్యక్షులు దేవేందర్ యాదవ్, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా సాగుతున్న బీజేపి ప్రచారం

### ఇంటింటి ప్రచారంలో అభ్యర్థి పులిమామిడి రాజు



సదాశివపేట, నవంబర్ 17, మనం న్యూస్ః సంగారెడ్డి నియోజకవర్గ బీజేపి అభ్యర్థి పులిమామిడి రాజు శుక్రవారం సదాశివపేటలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని ఆయా వార్డుల గుండా గడప గడపకు తిరుగుతూ బిఆర్ఎస్ అవినీతి పాలనను వివరిస్తూ కేంద్రంలోని బీజేపి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన నీలి కుల సంఘం సభ్యులు పులిమామిడి రాజుకు పూర్తి మద్ధతు ప్రకటిస్తామని తీర్మానం చేశారు. ఈ సంరద్భంగా రాజు మాట్లాడుతూ ప్రధాని మోదీ ఆధ్వర్యంలో తెలంగాణ ఎంతగానో అభివృద్ధి చెందిందని, నిధులు కేంద్రానివైతే అభివృద్ధి తమది అని బిఆర్ఎస్ చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. గతంలో ఇద్దరు నాయకులకు అవకాశం ఇచ్చారు. కానీ ఒకరు గెలిచిన మరుసటి రోజు అందుబాటులో లేని పరిస్థితి ఉందని, మరొకరు నిధులను సిద్దిపేటకు తరలించడంలో సహకరించారన్నారు. కావున ఈసారి ప్రజలు తనను నమ్మి కమలం పువ్వు గుర్తుకు ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేస్తానని, సామాజిక సేవ కొనసాగిస్తానని ఓటర్లను అభ్యర్థించారు.



## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



చేర్యాల, నవంబర్ 17, మనం న్యూస్ః రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడి తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చేర్యాల మండల పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే చేర్యాల పట్టణానికి చెందిన బండోజు భాను (22) శుక్రవారం తన ద్విచక్ర వాహనంపై చేర్యాల నుండి మేడ్చల్ వెళ్తున్న క్రమంలో మండలంలోని నాగపురి గ్రామం మీదుగా సిద్దిపేట డిపోకు చెందిన ఆర్టీసి బస్సు అదే మార్గంలో ఎదురుగా వస్తున్న క్రమంలో ఆర్టీసి బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టడంతో భాను అక్కడికక్కడే మృతి చెందాడు. భాను మృతితో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. భాను మృతి పట్ల పలువురు స్నేహితులు, రాజకీయ నాయకులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ సంతాపం ప్రకటించారు.

## రాష్ట్రంలో వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే

### -బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బెండె మధు



గజ్వేల్, నవంబర్ 17, మనం న్యూస్ః ఎన్ని పార్టీలు ఏకమైనా, ఎన్ని కుయుక్తులు పన్నినా బిఆర్ఎస్ చేసిన అభివృద్ధి పనులే మరోసారి రాష్ట్రంలో బిఆర్ఎస్‌ను అధికారంలోకి తీసుకువస్తాయని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బెండె మధు అన్నారు. శుక్రవారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపి, కాంగ్రెస్ పార్టీల మాటలు నీటి మూటలేనని, ఎన్నికలప్పుడు మాత్రమే వారికి ప్రజలు గుర్తుకు వస్తారన్నారు. నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజల కష్టాలు పరిష్కరించే పార్టీ బిఆర్ఎస్ అన్నారు. సీఎం కేసీఆర్ గజ్వేల్ అభ్యర్థిగా గెలిచిన తర్వాత గజ్వేల్ రూపురేఖలు పూర్తిగా మారిపోయాయన్నారు. బిఆర్ఎస్ పాలనలో గ్రామాలు పట్టణాలతో ధీటుగా అభివృద్ధి చెందాయన్నారు. ఈ అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే మరోసారి కేసీఆర్ నాయకత్వాన్ని గెలిపించుకోవాలని ఆయన ఓటర్లను కోరారు. అనంతరం వెంకటాపూర్ నుండి సుమారు 50 మంది బిఆర్ఎస్‌లో చేరగా వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అమరావతి, జెడ్పిటిసి మల్లేశం, ప్యాక్స్ చైర్మన్ వెంకటేష్, వైస్ ఎంపిపి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం



దౌల్తాబాద్, నవంబర్ 17, మనం న్యూస్ః దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా బిఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మోహన్‌రావు శుక్రవారం దౌల్తాబాద్ మండల పరిధిలోని దొమ్మాట గ్రామంలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. నియోజకవర్గంలో ఎంపి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి జరిగిందని, దుబ్బాకలో బీజేపి కాంగ్రెస్ పార్టీలు గెలిచి ఎలాంటి అభివృద్ధి చేయలేవన్నారు. రెండున్నరేళ్లపాటు ప్రజలకు మాయమాటలు చెప్పిన రఘునందన్‌రావు నియోజకవర్గానికి చేసింది శూన్యమన్నారు. కావున ప్రజలు ఈసారి కారు గుర్తుకు ఓటేసి కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల కో ఆప్షన్ అహ్మద్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

### బిఆర్ఎస్ అభ్యర్థి చింత ప్రభాకర్

సంగారెడ్డి, నవంబర్ 17, మనం న్యూస్ః బిఆర్ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని సంగారెడ్డి బిఆర్ఎస్ అభ్యర్థి చింత ప్రభాకర్ అన్నారు. శుక్రవారం కొండాపూర్ మండలం గంగారం, చెర్ల గోపులాపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాటాలడుతూ ప్రజలకు అందుబాటులో లేని వారిని ఓడిద్దామని, గ్రామాలు అభివృద్ధి చెందాలంటే బిఆర్ఎస్ అధికారంలో ఉండాలన్నారు. జిల్లాలో అనేక సమస్యలు పరిష్కారం కోసం ప్రయత్నం చేశానని, మిగిలిన వాటిని వెంటనే పరిష్కరిస్తానని గంగారం ప్రజలకు హామీ ఇచ్చారు. రూ. 400లకే గ్యాస్ సిలిండర్, ఇల్లు లేని వారికి గృహలక్ష్మి, వంటివి అమలు చేస్తామన్నారు. కావున ఈనెల 30న జరిగే ఎన్నికల్లో ప్రజలు కారు గుర్తుకు ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గతంలో గెలిచిన జగ్గారెడ్డి జనంలో రాకుండా ఏదో హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. కరోనా సమయంలో కూడా జగ్గారెడ్డి కనిపించలేదన్నారు. వచ్చే ఎన్నికల్లో కారుగుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని కోరారు. గంగారం ప్రజలు తనకు గతంలో మంచి మెజార్టీ ఇచ్చారని, ఈసారి కూడా మరింత మెజార్టీ ఇస్తారని ఆశిస్తున్నానన్నారు.





# అందుబాటులో ఉండే నాయకుడిని గెలిపించండి

### -బిఆర్ఎస్ పార్టీ 16 అంశాల మేనిఫెస్టో విడుదల


### -సంగారెడ్డి బిఆర్ఎస్ అభ్యర్థి చింత ప్రభాకర్

సంగారెడ్డి, నవంబర్ 17, మనం న్యూస్ః ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే నాయకుడిని గెలిపించాలని బిఆర్ఎస్ అభ్యర్థి చింత ప్రభాకర్ కోరారు. శుక్రవారం ఓ ప్రైవేటు హాటల్లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో 16 అంశాలతో కూడిన మేనిఫెస్టోను ఆయన విడుదల చేశారు. సంగారెడ్డి నియోజకవర్గాన్ని పూర్తి అభివృద్ధి చేయడమే లక్ష్యంగా మేనిఫెస్టో రూపొందించామని, అధికారంలోకి రాగానే 16 అంశాలను పూర్తిగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. సంగారెడ్డిలో ఐటి హబ్ ఏర్పాటు చేసి 10 వేల మందికి ఉద్యోగ అవకాశం కల్పిస్తామని మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చారని, మెట్రోరైలు మార్గాన్ని సంగారెడ్డి వరకు విస్తరిస్తామని, రాబోయే ఐదేళ్లలో సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టులు నిర్మించి పంట పొలాలకు నీళ్లు అందిస్తామన్నారు. పట్టణంలో శాశ్వతంగా డంప్‌యార్డు నిర్మాణం, సంగారెడ్డి, సదాశివపేట పట్టణాల్లో ఆడిటోరియం నిర్మాణం చేపడుతామన్నారు. సంగారెడ్డిలోని రాజీవ్ పార్క్‌కు ఇంటర్నేషనల్ స్థాయిలో తీర్చిదిద్దుతామని, రెండేళ్లలో రెండు కోల్డ్ స్టోరేజీలు ఏర్పాటు చేస్తామన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి సదాశివపేటలో మహిళా జూనియర్ కళాశాల, సంగారెడ్డి, సదాశివపేటలో షాదీఖానాలు నిర్మిస్తామన్నారు. ఆలయాల ఆధునీకరణ పనులు జరుగుతున్నాయని, ఇల్లు లేని వారికి 10 వేల ఇళ్ల స్థలాలు ఇస్తామన్నారు. అనంతరం ఎర్రోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ 50 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ చేసింది శూన్యం, మోసం, దగా అన్నారు. జిల్లకో మెడికల్ కళాశాల ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్‌దే అన్నారు. ఇంటింటికి ఖాళీ బిందెలో నిలబడిన చరిత్ర కాంగ్రెస్‌దైతే, ఇంటింటికి నల్లా ద్వారా నీటిని అందిస్తున్న ఘనత బిఆర్ఎస్‌దే అన్నారు. నేడు జగ్గారెడ్డి ప్రజలకు ఏమీ చేయకుండానే ప్రజలను రెచ్చగొట్టి తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని, ఇందుకు కాలమే సమాధానం చెప్తుందన్నారు. కావున ప్రజలంతా కారు గుర్తుకు ఓటేసి చింతా ప్రభాకర్‌ను ఈసారి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో డిసిసిబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్‌నరహరిరెడ్డి, మాజీ టిఎన్‌జిఓ మాజీ రాష్ట్ర అధ్యక్షులు మామిళ్ల రాజేందర్, మాజీ ఎంపిపి రాజేశ్వర్‌రావు దేశ్‌పాండే తదితరులు ఉన్నారు.

## మెరీడియన్ పాఠశాలలో ఘనంగా లెడ్ డిస్కవరీ జోన్ ప్రదర్శన

సిద్దిపేట అర్బన్, నవంబర్ 17, మనం న్యూస్ః సిద్దిపేట పట్టణంలోని మెరీడియన్ పాఠశాలలో లెడ్ డిస్కవరీ జోన్ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పాఠశాల అకాడమిక్స్‌లో భాగంగా విద్యార్థులు హిందీ, ఇంగ్లీష్, గణితం, సైన్స్, సోషల్ విషయాలకు సంబంధించి వివిధ నమూనాలను , చార్టులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సెల్ఫీ కార్నర్ ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులతో పాఠశాల ప్రాంగణంలో సందడి వాతావరణం నెలకొంది. విద్యార్థులు రూపొందించిన నమూనాలపై వివరణ ఇచ్చారు. నిజ జీవితంలో గణితం, సైన్స్ ఏ విధంగా ఉపయోగపడుతాయో,మానవ జీవితంలో సైన్స్ ఏ విధంగా ముడిపడి ఉందో విద్యార్థులు చక్కగా వివరించారు. పాఠశాల ప్రీ ప్రైమరీ విద్యార్థులు ఇటీవల జరిగిన జి20 దేశాల వేషధారణలో అందరినీ అలరించారు. ఇందులో భాగంగా ప్రిన్సిపల్ రాజేందర్‌రెడ్డి, సౌజన్యలు మాట్లాడుతూ విద్యార్థులకు ఇలాంటి ప్రదర్శనల్లో పాల్గొనడం ద్వారా శాస్త్రీయంగా ఆలోచించే విధానం పెంపొందుతుందన్నారు. తమ పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు ప్రతి సంవత్సరం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు దేవేందర్‌రెడ్డి, రాజా వెంకట్‌రెడ్డి, ప్రిన్సిపల్ రాజేందర్‌రెడ్డి, సౌజన్య, విద్యార్థులు , తల్లిదండ్రులు పాల్గొన్నారు.








# అభివృద్ధికి ఓటేయండి

## బిఆర్ఎస్‌కు బ్రహ్మరథం పడుతున్న ప్రజలు



సిద్దిపేట, నవంబర్ 17, మనం న్యూస్ ప్రతినిధిః ప్రతి కుటుంబానికి అండగా ఉంటూ ఇంటికి పెద్ద కొడుకులా ఉండే హరీష్‌రావును భారీ మెజార్టీతో గెలిపించుకుందామని మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రచారంలో భాగంగా శుక్రవారం 9, 10వ వార్డుల్లో ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పథకాలను వివరిస్తూ బిఆర్ఎస్‌కు ఓటేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమ పథకాలకు పెద్దపీట వేస్తూ సబ్బండ వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పని చేసిందన్నారు. తొమ్మిదేళ్ల కాలంలో ఎంతో అభివృద్ధి సాధించామని, అందరి మొఖంలో చిరునవ్వు చూడాలన్నదే సీఎం కేసీఆర్ తపన అన్నారు. 35వ వార్డులో వీరశైవ లింగ బలిజ సమాజ సంఘం మంత్రి హరీష్‌రావుకే ఓటు అంటూ ఏకగ్రీవ తీర్మానం చేసి రాజనర్సుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు పసకుల సతీష్, బింగి బాల్‌లక్ష్మి రాజేశం, నాయకులు భూంపల్లి శ్రీహరి, గౌరవ అధ్యక్షులు భద్రప్ప, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

–అర్బన్ మండలంలో... సిద్దిపేట అర్బన్ మండలం కిష్టాసాగర్, బూరుగుపల్లి గ్రామాలలో సుడా చైర్మన్ రవిందర్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్‌లు రాజయ్య, కమలాకర్ సమక్షంలో గడప గడపకు ప్రచారం నిర్వహించారు. కిష్టసాగర్ గ్రామానికి చేరుకున్న నాయకులకు మహిళలు ఘన స్వాగతం పలికారు. అనంతరం సుడా చైర్మన్ మారెడ్డి రవిందర్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలప్పుడు వచ్చే నాయకులెవరో ప్రజలు



గుర్తుపెట్టుకొని ఓటు వేయాలని గుర్తు చేశారు. ఓటును వృధా చేయకుండా ఒక లక్షా యాభై వేల మెజార్టీలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరికి ఎలక్షన్ కోడ్ అయిపోగానే అందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని ఆయన హామీ ఇచ్చారు. బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే భవిష్యత్తు ఉంటుందని, ప్రజలంతా ఆనందంగా ఉండాలంటే బిఆర్ఎస్‌కే ఓటేయాలన్నారు. ఏ ఆపద వచ్చినా, ఎన్ని కష్టాలొచ్చినా ఆదుకునే ఏకైక వ్యక్తి హరీష్‌రావు అన్నారు. ప్రతి ఒక్కరు బాధ్యతయుతంగా ముందుండి హరీష్‌రావును బంపర్ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తుపాకుల బాల్‌రంగం, మండల పార్టీ అధ్యక్షులు యాదగిరి, ఉప సర్పంచ్ నర్సింలు, బిఆర్ఎస్ గ్రామ కార్యదర్శి లక్కరసు లింగం తదితరులు పాల్గొన్నారు.

–నారాయణరావుపేట మండలంలో.... నారాయణరావుపేట మండలం జక్కాపూర్ గ్రామంలో హరీష్‌రావుకు మద్దతుగా వివిధ కుల సంఘాలుఏకగ్రీవ తీర్మానాలను చేశారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ మండలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకున్నామని, గ్రామాలు సస్యశ్యామలం అయ్యాయంటే బిఆర్ఎస్ కారణమన్నారు. హరీష్‌రావును భారీ మెజార్టీతో గెలిపించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బాలకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు ఎల్లయ్య, రైతుబంధు మండల కన్వీనర్ బాల్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు ఆంజనేయులు, సర్పంచ్ పర్శరాములు, ఎంపిటిసి భాను, ఉప సర్పంచ్ కనకాంబరం, గ్రామ శాఖ అధ్యక్షులు ప్రేమ్, బుగ్గరాజరాజేశ్వర స్వామి ఆలయ చైర్మన్ కిషన్, సీనియర్ నాయకులు పెద్దన్న పంతులు తదితరులు పాల్గొన్నారు.

–నంగునూరులో... రాష్ట్రంలో సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని, మంత్రి హరీష్‌రావుకు లక్షా యాభై వేల మెజార్టీ రావడం ఖాయమని మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డి, ఆయిల్‌ఫామ్ రైతు వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి, జెడ్పిటిసి తడిసిన ఉమా, ఏఎంసి చైర్మన్ రాగుల సారయ్య, తెరాస మండల పార్టీ





అధ్యక్షులు అనగోని లింగం గౌడ్ అన్నారు. శుక్రవారం మండల పరిధజలోని గట్లమల్యాల గ్రామంలో బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ గ్రామానికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, ఎన్నికల్లో మంత్రి హరీష్‌రావుకు లక్షా యాభై వేల మెజార్టీ రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమేష్, వైస్ ఎంపిపి రేణుక వేణుగోపాల్‌చారి, సీనియర్ నాయకులు దువ్వల మల్లయ్య, వేముల వెంకట్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్‌లు కోల రమేష్ గౌడ్, మైపాల్‌రెడ్డి, రాంచంద్రారెడ్డిలతోపాటు తదితరులు పాల్గొన్నారు.

















